మేడారం మహాజాతర పనులు వేగవంతం చేయాలి

- గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మేడారం మహా జాతర అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ అన్నారు. బుధవారం హైదరాబాద్ సచివాలయంలో మేడారం మహాజాతర ఏర్పాట్లు, సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్యసాచి ఘోష్ మాట్లాడుతూ.. మేడారం మహా జాతర నిర్వహణకు గిరిజన సంక్షేమశాఖ రూ.150కోట్లు మంజూరు చేసిందని, అందులో రూ.90కోట్లు సివిల్ వర్క్స్‌కు, రూ.60కోట్లు నాన్ సివిల్ వర్క్స్‌కు కేటాయించారని తెలిపారు. మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం ఎనిమిది జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్టు తెలిపారు. జోన్-3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించారని, జాతర సమయంలో 10 నుంచి 12 వేల మంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారని అన్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్‌ను నియమించనున్నట్టు చెప్పారు. 24 శాశ్వత టవర్స్, 20 సెల్-ఆన్-వీల్స్, 350 వైఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. కోర్ రూట్లు, పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ కోసం 1050 ఎకరాలు గుర్తించామని, దాంట్లో దాదాపు 4.5లక్షల నుంచి ఆరు లక్షల వాహనాలు నిలిపే సదుపాయం ఉందని తెలిపారు. ఈ ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఫారెస్ట్ రోడ్లు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. వీటిలో భాగంగా వైల్డ్ లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.42కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు, రూ.92కోట్లతో ప్రధాన రహదారులు నిర్మిస్తున్నట్టు చెప్పారు. కాగా, జంపన్నవాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 517 బోరు పాయింట్లు, నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయని అన్నారు. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగుతున్నాయని తెలిపారు. 9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్‌శాఖ చేపట్టింది. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిజిపి మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పి, ఐటిడిఎ పిఒ చిత్ర మిశ్రా, డిఎఫ్ఒ రాహూల్ కిషన్ జాదవ్, ఎలక్ట్రిసిటీ సిఎండి వరుణ్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ సవరణతోనే

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు

- సుప్రీం విధించిన 50 శాతం పరిమితిని ఎత్తేయాలి
- కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే శీతాకాల సమావేశాల్లో బిల్లు పెట్టాలి : బివి రాఘవులు
- అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి
- దేశాన్ని విభజించడమే ఆర్ఎస్ఎస్ ఎజెండా : విజయరాఘవన్
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు మద్దతు : జాన్‌వెస్లీ

సమావేశంలో మాట్లాడుతున్న విజయరాఘవన్, చిత్రంలో బివి రాఘవులు తదితరులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లుకు అసెంబ్లీలో మద్దతిచ్చి కేంద్రంలో బిజెపి అడ్డుకుంటున్నదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. బిసిల పట్ల మోసపూరితంగా నాటకం ఆడుతూ రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నదని అన్నారు. సుప్రీంకోర్టు విధించిన 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేస్తే బీసీలకు స్థానిక సంస్థలతోపాటు అన్ని రకాలుగా 42 శాతం రిజర్వేషన్ అమలవుతుందన్నారు. బిసిల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసేందుకు రాజ్యాంగ సవరణకు సంబంధించిన బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. రెండురోజులపాటు హైదరాబాద్‌లోని సిపిఎం రాష్ట్ర కార్యాలయం ఎంబి భవన్‌లో జరిగిన ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని గుర్తు చేశారు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపించిందని చెప్పారు. కేంద్రం, గవర్నర్ ఆమోదించకపోవడంతో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జిఒను విడుదల చేసిందని అన్నారు. ఆ జిఒపై హైకోర్టు స్టే విధించిందని వివరించారు. బిసి జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 18న రాష్ట్రబంద్ జరిగిందనీ, అన్ని రాజకీయ పార్టీలూ, సంఘాలు, సంస్థలు మద్దతిచ్చాయని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు మద్దతిచ్చిన బిజెపి కూడా ఈ బంద్‌లో పాల్గొందని అన్నారు. ఇది బిజెపి మోసపూరిత వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే గవర్నర్‌కు చెప్పి బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర క్యాబినెట్ సలహా మేరకు రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని, ఆ క్యాబినెట్ ఏం సలహా ఇచ్చిందని, బిసి బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని ప్రశ్నించారు. బిసి బిల్లును కేంద్రంలో బిజెపి అడ్డుకుంటున్నదని, రాష్ట్రంలో ఓట్లు, ఇతర ప్రయోజనాల కోసం మోసపూరితంగా నాటకం ఆడుతూ మద్దతు ఇస్తున్నదని విమర్శించారు. ఇది ఆ పార్టీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని, ఎక్కడ ఏ అవసరం ఉంటే అలా వ్యవహరిస్తున్నదని, ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. బిసిల రిజర్వేషన్లు అమలు కావాలంటే అసెంబ్లీలో తీర్మానం అవసరం లేదన్నారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు విధించిన 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తూ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పులు ప్రజలకు నష్టదాయకంగా ఉన్నపుడు రాజ్యాంగ సవరణ చేశారని గుర్తు చేశారు. కోర్టులు న్యాయం, అన్యాయం ప్రకారం కాకుండా చట్టబద్ధమా? కాదా?అనే అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయని వివరించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తూ అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు బిసిల రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాల్సిన అవసరం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే కాకుండా అన్ని రకాలుగా బిసిల రిజర్వేషన్లకు ఉన్న అడ్డంకి తొలగిపోతుందని చెప్పారు. బిజెపికి, తెలంగాణలోని కేంద్ర మంత్రులకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రానికి చెప్పి రాజ్యాంగ సవరణ చేయించాలని డిమాండ్ చేశారు. అది చేయకుండా ఉంటే బిసిలను మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేయాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. అప్పుడు బిజెపి నాటకం, కేంద్రం తీరు ప్రజల ముందు బట్టబయలవుతుందని చెప్పారు. బిజెపి బలపరిస్తే కేంద్రంపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఆలస్యమైతే అత్యవసరంగా నిర్వహించి ఈ బిల్లును ఆమోదించాలని కోరారు.

ఉచిత విద్యుత్ రద్దయ్యే ప్రమాదం

విద్యుత్ చట్టం-2003ను సవరించడం వల్ల క్రాస్ సబ్సిడీ ఉండబోదనీ, ఉచిత విద్యుత్ రద్దయ్యే ప్రమాదముందని రాఘవులు చెప్పారు. ఆ సవరణలు ప్రజలకు ముఖ్యంగా తెలంగాణకు తీవ్ర నష్టదాయకమని అన్నారు. ప్రజలకు నష్టం చేసే సవరణలను ఆగమేఘాల మీద కేంద్రం చేస్తున్నదని విమర్శించారు. అదే తరహాలో బిసి రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణనూ చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం పట్ల బీజేపీకి విధేయత ఉంటే ఇది చేయాలని కోరారు. దీనిమీద కూడా నోటిఫికేషన్ ఇచ్చి బహిరంగంగా ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. విద్యుత్ సవరణ బిల్లు అమల్లోకి వస్తే వ్యవసాయానికి ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ రద్దవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిస్కంలు ప్రయివేటుపరం అవుతాయని విమర్శించారు. ఈ సంస్కరణలన్నీ ప్రజల కోసం కాదనీ, అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు లాభం చేకూర్చడం కోసమేనని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లుపై రాజకీయ పార్టీలూ, ప్రజాసంఘాలూ, సంస్థలూ, మున్సిపాల్టీలు, మేధావులు విరివిగా అభ్యంతరాలను పంపాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తున్న కేంద్రం : విజయరాఘవన్

ఆర్ఎస్ఎస్ ఎజెండాను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్నదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ విజయరాఘవన్ విమర్శించారు. దేశాన్ని, ప్రజలను విభజించడమే ఆర్ఎస్ఎస్ ఎజెండా అని అన్నారు. ఆర్ఎస్ఎస్ శతవసంతాల సందర్భంగా ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని చెప్పారు. మత విద్వేషాలను రెచ్చగొడుతోందని విమర్శించారు. జ్ఞానవాపి, మధుర వంటి విషయాలను వివాదాస్పదం చేస్తున్నదని అన్నారు. సామాన్యుల ఆర్థిక పరిస్థితి, ట్రంప్ విధిస్తున్న టారిఫ్, నిరుద్యోగం, సామాజిక భద్రత వంటి అంశాలపై కేంద్రం దృష్టిసారించడం లేదన్నారు. కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రజలపై భారాలను మోపుతున్నదని విమర్శించారు. రైతులు, కూలీలు, కార్మికులు, యువకుల సమస్యలను విస్మరించిందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా ఇబ్బందులకు గురిచేస్తున్నదని విమర్శించారు. ఈసీని దుర్వినియోగం చేసిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం తొలగించిన ఓట్లను బీహార్‌లో కలిపారని గుర్తు చేశారు. రాజ్యాంగం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌లో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఓడిస్తారని అన్నారు. అక్కడ బీజేపీ కూటమిని ఓడించడమే తమ లక్ష్యమన్నారు. తాము అందుకే మహాకూటమిలో ఉన్నామని వివరించారు.

కాంగ్రెస్‌కు మద్దతిచ్చినా ప్రజా సమస్యలపై పోరాడతాం : జాన్‌వెస్లీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే తమ కర్తవ్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ చెప్పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చినంత మాత్రాన ప్రజా సమస్యలపై పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. రైతుల ఆమోదం ఉంటేనే ఆర్ఆర్ఆర్ కోసం భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్ రేటుకు అదనంగా మూడు రెట్లు పరిహారం చెల్లించాలని కోరారు. ఆర్ఆర్ఆర్ రైతులతో ప్రభుత్వం చర్చలు జరపాలని సూచించారు. లేదంటే నిర్వాసితుల పక్షాన పోరాడతామని చెప్పారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. ఉద్యోగాలు రావనే ఆందోళనలో నిరుద్యోగులున్నారని, ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ జెఎసి పోరాటానికి మద్దతు ఇస్తామన్నారు. బనకచర్ల విషయంలో ఏపీకి సహకరించాలంటూ కేంద్ర మంత్రి కోరడాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. మిగులు జలాల్లో ఏ రాష్ట్రానికి ఎంత వాటా వస్తుందో ఇంకా తేలలేదనీ అన్నారు. అలాంటపుడు ఏపికి సహకరించాలంటూ కోరడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదాన్ని పెంచడమే అవుతుందన్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలను కూర్చోబెట్టి మిగులు జలాలపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ఏపీకి సహకరించాలంటూ ఏకపక్షంగా చెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నామనీ, దీన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. విలేకర్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఆర్ఆర్ఆర్ రైతులు పోరాటం చేయడం ద్వారా ఆ సమస్య పరిష్కారమవుతుందని తాను అనుకోవడం లేదన్నారు. బీజేపీ పట్ల బీఆర్ఎస్ వైఖరి ఏంటో చెప్పాలని కేసీఆర్‌ను అడిగామని చెప్పారు. ఇప్పటి వరకు స్పష్టంగా ప్రకటించలేదని అన్నారు. అందుకే బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడంపై నిర్ణయం తీసుకోలేదన్నారు. రాఘవులు మాట్లాడుతూ మావోయిస్టులు కొందరు లొంగిపోయారనీ, మరికొందరు సాయుధ పోరాటం చేస్తున్నారని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వేల మంది పోలీసులు, విమానాలు, డ్రోన్లను దించి ఎన్‌కౌంటర్లు చేసిందని విమర్శించారు. ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసిందని చెప్పారు. అక్కడ యుద్ధం చేసిందన్నారు. బిజెపి ఫాసిస్టు పాలనలో ఇది ఓ భాగమని అన్నారు. అక్కడున్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ఇవ్వడం కోసమే ఆపరేషన్ కగార్‌ను చేపట్టిందన్నారు. మావోయిస్టుల లొంగుబాటు ఒక భాగమైతే రాజ్యహింస ఎంత క్రూరంగా ఉందో అర్థం చేసుకోవాలని చెప్పారు. మావోయిస్టుల సిద్ధాంతంతో తమకు ఏకీభావం లేదన్నారు. దేశంలో బిజెపి ప్రమాదకర శక్తిగా ఉందన్నారు. ఇండియా బ్లాక్‌లో చేరాలంటూ కెసిఆర్‌ను కోరామని గుర్తు చేశారు. మమతా బెనర్జీ, కేరళలో కాంగ్రెస్‌తో తమకు ఇబ్బందులున్నాయని చెప్పారు. అయినా దేశ ప్రయోజనాల కోసం, బిజెపిని ఓడించడం కోసం ఇండియా బ్లాక్‌లో ఉన్నామని వివరించారు. కానీ ఇప్పటి వరకు కెసిఆర్ నిర్ణయం తీసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర కేబినెట్

- బిసి రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం
- ఎస్ఎల్‌బిసి, కాళేశ్వరం పునరుద్ధరణపై సమాలోచనలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర మంత్రి వర్గం గురువారం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపైనే ప్రధానంగా చర్చ జరగనుంది. బిసి రిజర్వేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం న్యాయ నిపుణుల కమిటీ వేసింది. న్యాయ నిపుణుల నివేదిక ప్రభుత్వానికి చేరింది. దీనిపై చర్చించి బిసి రిజర్వేషన్లపై తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. అలాగే ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధనను రద్దు చేసే ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పునరుద్ధరణ, తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల నిర్మాణం సహా పలు ప్రాజెక్టులపై మంత్రివర్గం చర్చించనుంది. అలాగే ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రామిరెడ్డి దామోదర్‌రెడ్డి పేరుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రైతు భరోసాపై కేబినెట్‌లో చర్చించనుంది. వీటితో పాటు మరిన్ని అంశాలు మంత్రి వర్గ సమావేశంలో చర్చకు రానున్నట్టు సమాచారం.

IN THE COURT OF THE MVACT-CUM-XI ADDITIONAL DISTRICT JUDGE. R. R. DISTRICT, AT: L.B.NAGAR

OP NO 346 OF 2025

BETWEEN:
Manchikanti Srinivas. ...Petitioner's
AND
Vinjamoori Murali & Others ...Respondents

Chilumula. Sai Teja. S/o. Chilumula Yadagiri. Aged 23 years. Oce: Pvt Employee. R/o. H.No. 3-9-499/2. Madhua nagarcolony, Mansoorabad. R.R District.

Please take notice that the above named petitioner/s filed the above OP for compensation U/Sec.166 of of MV Act, against you and others and the matter is posted to 19 11-2025, for your appearance and counter if any. hence you are here by required to appear before this hon'ble court on **19-11-2025** at **10:30** AM, either in person or an through an advocate duly instructed by you, failing which the matter will be decided by setting you an ex-parte.

// By Order of the Court //

Ms.M. VISHVESWARA RAO
Advocate
H.No.2-3-1991, Road No.1
Sai Nalayam, Adarsh Nagar
Nagole, Hyderabad

30న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు

పజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

విద్యారంగ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజినీకాంత్, కార్యదర్శి టి నాగరాజు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు ధ్రువపత్రాలను ఇవ్వాలని కోరారు.

పోక్సో కేసులో నిందితుడికి 32 ఏళ్ల జైలుశిక్ష

- రూ. 75 వేల జరిమానా
- బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బాలికను కిడ్నాప్ చేసి లైంగికదాడికి ఒడిగట్టి.. ఆ తర్వాత బలవంతంగా పెళ్లి చేసుకుని వదిలేసిన నిందితుడికి 32 ఏళ్ల జైలు శిక్ష, రూ.75 వేల జరిమానా విధిస్తూ నల్లగొండ పోక్సో కోర్టు బుధవారం సంచలన తీర్పు ఇచ్చింది. దాంతోపాటు బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం అందజేయాలని కోర్టు ఆదేశించినట్టు ఎస్‌పి శరత్‌చంద్రపవార్ తెలిపారు. వివరాల్లోకెళ్తే.. పానగల్లుకు చెందిన నిందితుడు గురిజాల చందు నల్లగొండ టౌన్‌కు చెందిన ఓ బాలికను కిడ్నాప్ చేసి లైంగికదాడి చేశాడు. ఆ తర్వాత బలవంతంగా పెండ్లి చేసుకుని వదిలేశాడు. దీనిపై బాధిత కుటుంబం నుంచి ఫిర్యాదు అందడంతో 2022లో నల్లగొండ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో గురిజాల చందుపై పోక్సో యాక్టు 2012 సెక్షన్ 9 ప్రకారం.. చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ యాక్టు 2006 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. సాక్ష్యాధారాలు సేకరించి పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. బుధవారం ఎస్‌సి, ఎస్‌టి కోర్టు లైంగికదాడులు.. పోక్సో కేసు కింద చందును నిందితునిగానల్లగొండ అడిషనల్ జడ్జి-2 నిర్ధారించింది. 20 ఏళ్లపాటు జైలు, రూ.25 వేల జరిమానా, సెక్షన్ 366 ఐపీసీ ప్రకారం పదేండ్లపాటు జైలు, రూ.25 వేల జరిమానా, బాల్యవివాహాల నిషేధ చట్టం కింద రెండేళ్లపాటు జైలు, రూ.25 వేల జరిమానా విధించింది. మొత్తం 32 ఏండ్ల జైలు శిక్ష, రూ.75 వేల జరిమానాతో పాటు బాధితురాలికి డిఎస్ఎల్ఎ ద్వారా రూ.పది లక్షల పరిహారం అందించాలని న్యాయమూర్తి రోజా రమణి తీర్పునిచ్చారు.

నలుగురు ఐఎఎస్ అధికారుల బదిలీ

- ఉత్తర్వులు జారీ చేసిన సిఎస్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనలో బాగంగానే ఈ బదిలీ చేశామని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా ఉన్న ఎం.రఘునందన్ రావుకు వాణిజ్య, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జెన్‌కో సిఎండి హరీశ్‌కు దేవాదాయశాఖ డైరెక్టర్‌గా, ఐటీ అదనపు కార్యదర్శిగా ఉన్న భవేష్ మిశ్రాకు భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ చేసింది. అలాగే వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా వాలంటరీ రిటైర్మెంట్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందరికీ కార్పొరేట్ వైద్యం

- ప్రజల ఆరోగ్యం, విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత
- ప్రతి జిల్లాకి మెడికల్ కాలేజీ, 600 పడకల ఆస్పత్రి
- ప్రతి 30 కి.మీ పరిధిలో డయాలసిస్ సెంటర్
- త్వరలో 80 ట్రామా సెంటర్ల ఏర్పాటు
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ప్రజలందరికీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్యం అందించడం ప్రభుత్వ ధ్యేయమని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో పోలీసులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత హెల్త్ క్యాంపును మంత్రి ప్రారంభించారు. స్వయంగా మంత్రి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. సమాజ బాధ్యతతో ప్రజల ఆరోగ్యం, విద్య, వైద్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతాల వరకు ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్టు తెలిపారు. ఎంతటి వైద్యం అయిన జిల్లా కేంద్రాల్లోనే చికిత్స అందించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీసు కుటుంబాల కోసం ప్రత్యేకంగా హెల్త్ క్యాంపు నిర్వహించటం చక్కని ఆలోచన అని, ఈ క్యాంపులో 13 రకాల వైద్య నిపుణులైన డాక్టర్లు పాల్గొంటున్నారని అన్నారు. రాష్టంలో 160 డయాలసిస్ సెంటర్లు ఉన్నా సరిపోవడం లేదని, అందుకే ప్రతి 30 కి.మీకి ఓ డయాలసిస్ సెంటర్ ఉండేలా చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. అలాగే, హైవేలపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి గోల్డెన్ అవర్‌ను దృష్టిలో పెట్టుకొని హైవేలపై త్వరలో 80 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాకో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసి కిమోథెరఫీ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి వాటికి అనుసంధానంగా 600 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సంగారెడ్డి జిల్లాలో మెడికల్ కాలేజీ, 500 పడకల ప్రభుత్వాస్పత్రి, పారామెడికల్ కాలేజీ, క్రిటికల్ కేర్ బ్లాక్, అందోల్‌లో నర్సింగ్ కాలేజీ, 5 కొత్త పిహెచ్‌సిలను, మూడు కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బిల్డింగ్‌లను ప్రారంభించామన్నారు.

వట్‌పల్లిలో సిహెచ్‌సి, తెల్లాపూర్‌లో యుపిహెచ్‌సిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పటాన్ చెరు, నారాయణఖేడ్ ఏరియాస్పత్రుల్లో డయాలసిస్ సెంటర్స్‌ను ఏర్పాటు చేశామని, మరో మూడు సబ్ హెల్త్ సెంటర్లను మంజూరు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐసీసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ పి.ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్, ప్రముఖ వైద్యులు కిరణ్ కుమార్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్లు రాజు గౌడ్, సెక్రటరీ ఆనంద్, శ్రీధర్, శ్రీహరి, జిల్లా పోలీస్ అధికారులు, వారి కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వ ఆస్పత్రులపై దుష్ప్రచారం : మంత్రి దామోదర రాజనర్సింహ

రాజకీయ లబ్ధి కోసమే కొంత మంది ప్రభుత్వ ఆస్పత్రులపై దుష్ప్రచారం చేస్తున్నారని వైద్యారోగ్యశాఖ మంత్రి మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం బిఆర్ఎస్ నేతలు బస్తీ దవాఖానాలను సందర్శించి విమర్శలు చేసిన నేపథ్యంలో బుధవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. బస్తీ దవాఖానాల ద్వారా ప్రతి రోజూ సుమారు 45 వేల మంది పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. అన్ని రకాల మెడిసిన్స్ బస్తీ దవాఖాన్లలో అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. డయాగ్నస్టిక్స్ హబ్స్ ద్వారా బస్తీ దవాఖానాలకు వచ్చే పేషెంట్లకు 134 రకాల టెస్టులు చేయిస్తున్నట్టు వెల్లడించారు. 24 గంటల లోపల టెస్ట్ రిపోర్టులు పేషెంట్లకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. బస్తీ దవాఖాన్లలో మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో, గాంధీ, ఉస్మానియా హాస్పిటళ్లపై పేషెంట్ల రద్దీ తగ్గిందని వివరించారు. పేదలకు వైద్య సేవలందించే ప్రభుత్వ హాస్పిటళ్లపై రాజకీయ లబ్ధి కోసం ప్రజా ప్రతినిధులే తప్పుడు ప్రచారం చేస్తూ వాటిపై నమ్మకం సన్నగిల్లేలా చేయడం దురదృష్టకరమని తెలిపారు. ప్రయివేటు ఆస్పత్రులకు లబ్ది చేకూర్చే విధంగా వారు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారనీ, సరైన సమయంలో మరోసారి వారికి ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇలాంటి కుట్రపూరిత చర్యలు ప్రభుత్వ డాక్టర్లు, సిబ్బంది మనోధైర్యాన్ని దెబ్బతీయలేవని తేల్చిచెప్పారు. బస్తీ దవాఖాన్లలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా తమ ప్రయత్నం ఉంటుందని ప్రకటించారు.

గడువు తీరిన మందులివ్వలేదు బిఆర్ఎస్ సోషల్ మీడియా వర్కర్ ఆరోపణలకు ఖండన

రసూల్‌పుర బస్తీ దవాఖానలో గడువు ముగిసిన మెడిసిన్‌ను పేషెంట్‌కు ఇచ్చారంటూ బిఆర్ఎస్ సోషల్ మీడియా వర్కర్ చేసిన ఆరోపణలను ఆ దవాఖానా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక ఖండించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ వ్యక్తి ఆస్పత్రికి వచ్చిన సమయంలో తాను ఫీల్డ్ వర్క్‌లో ఉన్నాననీ, మధ్యాహ్నం 12 గంటల తర్వాత హాస్పిటల్‌కు వచ్చానని ఆమె తెలిపారు. గడువుతీరిన మెఫెనామిక్ యాసిడ్ ట్యాబ్లెట్స్‌ను ఆఫియా బేగం అనే పేషెంట్‌కు ఇచ్చినట్టుగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, హాస్పిటల్‌లో ఉన్న మెడిసిన్ స్టాక్ మొత్తాన్ని పరిశీలించినట్టు ఆమె వెల్లడించారు. రసూల్‌పూర్ యూపీహెచ్‌ఎసీలో 2024 ఆగస్ట్‌లో తయారు చేసిన (బ్యాచ్ నంబర్ జి240122) మెఫెనామిక్ యాసిడ్ ట్యాబ్లెట్స్ అందుబాటులో ఉన్నాయని, వీటి గడువు 2026 జూలై వరకు ఉందని ఆమె వివరించారు. 2025 జూలైలో ఎక్స్‌పైరీ ఉన్న మందులేవీ రసూల్‌పురా బస్తీ దవాఖనలోగాని, రసూల్‌పురా యుపిహెచ్‌సిలోగాని లేవని తేల్చిచెప్పారు. ఆఫియా బేగం అనే మహిళా అనారోగ్య సమస్యలతో తరచూ రసూల్‌పురా బస్తీ దవాఖాన, యూపీహెచ్‌సీలో చికిత్స తీసుకుంటారని తెలిపారు. ఈ నెల 21న కూడా ఆమె దగ్గు, జ్వరంతో బస్తీ దవాఖానకు వచ్చారని మౌనిక వెల్లడించారు. ఆమెకు ఏసిక్లో ఫెనాక్, అమాక్సిసిలిన్ మాత్రలు మాత్రమే ఇచ్చామనీ, మెఫెనామిక్ యాసిడ్ ట్యాబ్లెట్స్ తామివ్వలేదని తెలిపారు.

Union Bank of India — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001,
Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత : **1. శ్రీ మల్లిపెద్ది కార్తీక్, తండ్రి : మల్లిపెద్ది వి.ఆర్. ప్రసాద్,** డి.నెం.3-499, ఉండవల్లి మెయిన్ రోడ్, టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ ప్రక్కన, తాడేపల్లి మండలం, ఉండవల్లి రూరల్, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522501, **2. శ్రీ మల్లిపెద్ది కార్తీక్, తండ్రి : ఎం.వి. రమణ ప్రసాద్,** హౌస్ నెం.6-418/3, గ్రౌండ్ ఫ్లోర్, ఎం.ఎల్.ఆర్ కాలని రోడ్డు నెం.2, మీర్‌పేట్, హైదరాబాద్-97, తెలంగాణ స్టేట్.

విషయం: **బ్యాంక్ వారికి శ్రీ మల్లిపెద్ది కార్తిక్ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ **13(2)** క్రింద **ది.05-09-2024**న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.20-09-2025న** సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకోవడమైనది.

ఆస్తిని **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు

తనఖావుంచబడిన ఆస్థి వివరములు: షెడ్యూలు-ఎ : కృష్ణా జిల్లా, కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామము మరియు పంచాయతీ, ఆర్.యస్.నెం.503/1, అసెస్‌మెంట్ నెం.71, డోరు నెం.1-73, సమీప డోరు నెం.1-47/14 నందు మొత్తం విస్తీర్ణము **676.00 చ॥గ॥ల (ఐటమ్-1 : 371.38 చ॥గ॥లు మరియు ఐటమ్-2 : 304.00 చ॥గ॥లు)** గల స్థలములో అవిభాజ్యపు మరియు అనిఅర్ధేశ్యపు భాగమైన 30.00 చ॥గ॥ల విస్తీర్ణముగల ఇంటి స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఐటమ్-1 యొక్క 371.38 చ॥గ॥లు విస్తీర్ణమునకు హద్దులు: తూర్పు:** ఐటమ్-2 యొక్క ఆస్తి, **దక్షిణం:** రాజ వీధి, **పడమర:** పుల్లగూర తిరుపతమ్మ యొక్క ఆస్తి, **ఉత్తరం:** పుల్లగూర లక్ష్మయ్య యొక్క ఆస్తి.

ఐటమ్-2 యొక్క 304.00 చ॥గ॥లు విస్తీర్ణమునకు హద్దులు: తూర్పు: బుడ్డి ప్రకాశరావు మరియు పుల్లగూర నాగేశ్వరరావు యొక్క ఆస్తి, **దక్షిణం:** రాజ వీధి, **పడమర:** ఐటమ్-1 యొక్క ఆస్తి, **ఉత్తరం:** పుల్లగూర లక్ష్మయ్య యొక్క ఆస్తి.

షెడ్యూలు-బి : షెడ్యూలు-ఎ ఆస్తి లోని మొత్తం విస్తీర్ణము గల **'ఆల్ఫా టవర్స్'** పేరునగల గ్రూప్ హౌస్‌కు చెందిన 2వ అంతస్థు, ప్లింత్ ఏరియా 1200 చ॥అ॥ల విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.యస్‌యఫ్-4 కు చెందిన కారు పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥లు అందులోని ఉమ్మడి అవసరాలైన ఒవర్ వాటర్, డ్రైనేజి, నడకమార్గం, లిఫ్ట్, ఒపెన్ టెర్రాస్ మరియు మెట్లు మొ॥న వాటితో సహాగల ఫ్లాట్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము మరియు బాల్కాని, **దక్షిణం:** ఫ్లాట్ నెం.205, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** శూన్యాకాశము.

స్థలం : విజయవాడ, తేది : 16-10-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

రైలు కింద పడి యువకుడు మృతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో రైలు పట్టాలపై యువకుడు మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పొట్టి శ్రీకాంత్ (28) అనే యువకుడు గత సంవత్సరం నుంచి శంకర్‌పల్లి పట్టణంలో ఒక షాపులో పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. దీపావళి పండుగ కోసం రెండు రోజుల క్రితం తల్లితో కలిసి గ్రామానికి వచ్చినట్టు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

1న దళితుల ఆత్మగౌరవ మహాయాత్ర

- గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి : మందకృష్ణ మాదిగ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయనందుకు నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్‌లో 'దళితుల ఆత్మగౌరవ మహాయాత్ర' నిర్వహించనున్నట్టు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలిపారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

సిజెఐపై దాడికి వ్యతిరేకంగా తాము నిర్వహించే కార్యక్రమం యావత్ ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసే విధంగా ఉంటుందని అన్నారు. గవాయ్‌పై దాడి జరిగి 15 రోజులు దాటినప్పటికీ ఇంత వరకు నిందితుడిపై కేసు నమోదు చేయకపోవడం, అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. గవాయ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తరువాత కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రొటోకాల్ పాటించడం లేదన్నారు. రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించాలన్నారు. నవంబర్ 1న బషీర్‌బాగ్‌లోని డా.బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ఈ మహాయాత్ర ప్రారంభమై ట్యాంక్‌బండ్ వద్ద డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందన్నారు.

ఘనంగా ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమిలో ఎస్ఆర్ శంకరన్ 91వ జయంతి వేడుకలు బుధవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మాజీ ఐవోఎఫ్ఎస్, కమర్షియల్ ట్యాక్స్ రిటైర్డ్ అడిషనల్ కమిషనర్ వై సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్ఆర్ శంకరన్ జీవితం ఆదర్శమనీ, అందరికీ అనుసరణీయమని చెప్పారు. ఆయన జీవితాంం ప్రజల కోసం పనిచేశారని గుర్తు చేశారు.

ఐఎఎస్ అధికారిగా పనిచేసి ప్రజల అధికారిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. విద్యార్థులందరూ ఆయన జీవితాన్ని అధ్యయనం చేయాలనీ, ఆయన పాటించిన విలువలను నేర్చుకోవాలని సూచించారు. అకాడమి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె సతీశ్‌కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ కోర్సు కో ఎడిటర్ కోట మురళీకృష్ణ, కార్యాలయ సిబ్బంది బి రంజిత్‌కుమార్, రమా గాజర్ల, బి సంధ్యారాణి, సుమన్ దలోడ్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రెండేళ్లలో ఉస్మానియా కొత్త ఆస్పత్రి నిర్మాణం

- పనుల వేగవంతానికి వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ
- వందేళ్ల అవసరాలకు తగినట్టు వసతుల కల్పన
- పనుల తీరుపై తరచూ క్షేత్ర స్థాయిలో తనిఖీ : సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఉస్మానియా నూతన ఆస్పత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆస్పత్రి నిర్మాణంపై హైదరాబాద్‌లోని తన నివాసంలో సిఎం బుధవారం సమీక్ష నిర్వహించారు. నూతన ఆస్పత్రి అవసరాలకు తగినట్టు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలనీ, దానికి సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్టు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఆస్పత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జిహెచ్ఎంసి, ఆర్అండ్‌బి, విద్యుత్ శాఖ

అధికారులతో సమీక్షిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

అధికారులతో సమన్వయ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ వేగంగా పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ఆస్పత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులను కోరారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిర్మాణాలపై నిరంతరాయంగా ఆ అధికారి పర్యవేక్షించేలా పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని ఆయన సూచించారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీలు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతివ్వండి

- టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ టిజెఎస్ పార్టీని కోరారు. బుధవారం హైదరాబాద్ నాంపల్లిలోని టిజెఎస్ రాష్ట్ర కార్యాలయానికి టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ మద్ధతు కోసం వచ్చారు. టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర కమిటీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిరంకుశ బిఆర్ఎస్ పాలను ముగించడంలో కోదండరాం, టిజెఎస్ శ్రేణులు చేసిన కృషిని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో టిజెఎస్ పాత్ర మరిచిపోలేనిదని గుర్తుచేశారు. ప్రజా పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్వహణలో కోదండరాం సూచనలను నిత్యం పాటిస్తున్నట్టు చెప్పారు. కోదండరాంను ఎమ్మెల్సీ చేసేందుకు చేసిన ప్రయత్నాలను బిఆర్ఎస్ పార్టీ కుట్రపూరితంగా అడ్డుకుందని విమర్శించారు. టిజెఎస్ పార్టీకి ఇచ్చిన హామీ మేరకు త్వరలో ప్రభుత్వంలో తగిన భాగస్వామ్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత జూబ్లీహిల్స్ ఉపఎన్నిక చాలా కీలకమని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి టిజెఎస్ మద్దతు ఇవ్వాలని కోరారు. టిజెఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈ ప్రభుత్వం ఒక డెడికేటెడ్ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. దేశంలో మతవిద్వేషాలు రెచ్చగొడుతున్న ఈ కాలంలో కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ విలువలను కాపాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, అందువల్ల కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడంలో టిజెఎస్ సుముఖంగా ఉందని స్పష్టం చేశారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలనీ, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మిత్రపక్షంగా టిజెఎస్ పార్టీకి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వంలో తగిన భాగస్వామ్యం కల్పించాలనీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పలుచోట్ల టిజెఎస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా బిసి రిజర్వేషన్ల సాధన కోసం తీవ్రంగా కృషి చేయాలని, ఆ ప్రయత్నానికి టిజెఎస్ పార్టీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో టిజెఎస్ రాష్ట్ర కమిటీ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తామని కోదండరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ ప్రధాన కార్యదర్శులు గొప్పగాని శంకర్ రావు, పల్లె వినయ్, నిజ్జన రమేష్ ముదిరాజ్, ఆశప్ప, టిజెఎస్ నాయకులు మాసంపల్లి అరుణ్ కుమార్, సర్దార్ జస్వంత్, బట్టల రామచందర్, కొత్త రవి, ప్రశాంత్, శేఖర్, హనుమంత్ రెడ్డి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోలు నడవక.. ఉపాధి దొరక్క.. వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఆటోలు సరిగ్గా నడవకపోవడంతో ఉపాధి దొరక్క.. కుటుంబ పోషణ భారమైంది. దాంతో కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండటంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మార్వాడి దేవదానం (33) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే కొంతకాలంగా ఆటోలు సరిగా నడవకపోవడంతో కుటుంబం గడవడం కష్టంగా మారింది. దాంతో తరచూ ఇంట్లో గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలోనే 'ఆటోలు నడవట్లేదు.. వేరే ఏదైనా పని చేస్తేనే కుటుంబం సాగుతుంది. ఏం చేయకపోతే ఎలా' అని భార్య కోప్పడింది. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన దేవదానం బుధవారం ఇంట్లో నుంచి వెళ్లిపోయి గ్రామ శివారులోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

బిసి రిజర్వేషన్లను కేంద్రం అమలు చేయాలి

- చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం వెంకటరమణ
- 24న ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిసిలకు విద్యా, ఉద్యోగం, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో ఉప వర్గీకరణ చేయాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మేకపోతుల వెంకటరమణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో వివిధ వృత్తిదారుల సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్‌ల అమలుకు రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించి కేంద్రానికి పంపినప్పటికీ బిజెపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ మాత్రం రాత్రి అనుకొని తెల్లారి పార్లమెంట్‌లో పెట్టి అమలు చేశారని, బిసి రిజర్వేషన్లపై ఆరు నెలలైనా ఎలాంటి నిర్ణయమూ తీసుకోకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలన్నారు.

అభివాదం తెలుపుతున్న వివిధ వృత్తిదారుల సంఘుల నాయకులు

రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆశయ్య మాట్లాడుతూ.. బిసిలకు విద్యా ఉద్యోగ రంగాల్లో చేసినట్టుగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఉప వర్గీకరణ చేయాలన్నారు. అప్పుడే అత్యంత వెనుకబడిన వారికి అవకాశాలు వస్తాయన్నారు. మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ.. వృత్తిదారుల సంక్షేమానికి ఏర్పాటు చేసిన కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు తగిన నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా వృత్తుల్లో మార్పులు తీసుకొచ్చి ఉపాధి కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రణాళిక రూపొందించాలన్నారు. గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ.. రాబోయే కాలంలో బిసి రిజర్వేషన్‌ల అమలు కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. అక్టోబర్ 24న(రేపు) ఇందిరాపార్క్ వద్ద 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి నిర్వహించబోయే ధర్నాకు వృత్తిదారుల సంపూర్ణ మద్దతు ఉంటుందని, కేంద్రంపై పోరాడటానికి ముందుకొచ్చే ప్రజాసంఘాలతో తాము కలిసి పని చేయడానికి సిద్ధమన్నారు.

ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకట నరసయ్య, బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిరాజు నాగరాజు, క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేశం, విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాళ్ల బండి కుమారస్వామి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.నరహరి, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియాలు గోపాల్, యాదగిరి చారి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు చట్టపరంగానే ఇవ్వాలి

- ఆర్టికల్ 243-డి(6) ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించేది రాష్ట్ర ప్రభుత్వమే..
- ముఖ్యమంత్రికి ఎంపి ఆర్ కృష్ణయ్య లేఖ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పార్టీ పరంగా కాకుండా చట్టపరంగా ఇవ్వాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తమకు బిక్షం వద్దు.. చట్టబద్దంగా ఇవ్వాలన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. నేడు జరగనున్న క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లను పార్టీ ఆధారంగా నిర్ణయించే యోచనలో ప్రభుత్వం ఉందన్న వార్తలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బిసి రిజర్వేషన్లపై కేసు కోర్టులో విచారణలో ఉందని, మరో రెండు నెలల్లో తీర్పు వెలువడనుందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తొందరపడొద్దన్నారు. రెండు నెలలు ఆగలేరా అని ప్రశ్నించారు. ఇప్పుడు తీసుకునే నిర్ణయం న్యాయపరంగా సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. మొన్నటి బిసి బంద్ చారిత్రాత్మకమైందని, అన్ని పార్టీలు, అన్ని వర్గాలు మద్దతు తెలిపాయన్నారు. ఇంత విస్తృతంగా, బలంగా బిసిల కోసం ఎప్పుడూ బంద్ జరగలేదని, ప్రభుత్వం కండ్లు తెరవాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డీ(6) ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని గుర్తుచేశారు. అలాగే, బిసి రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో చట్టబద్దం చేశారని, జనాభా లెక్కల ఆధారంగా న్యాయబద్ధంగా నిర్ణయించారని తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు కూడా జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు పెంచొచ్చని అనేక తీర్పులలో స్పష్టం చేసిందని లేఖలో పేర్కొన్నారు.

స్కూల్ బస్సులో మంటలు

- విద్యార్థులు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రోడ్డుపై వెళ్తున్న బస్సులో అకస్మాత్తుగా మంటలు వ్యాపించి బస్సు మొత్తం పూర్తిగా దగ్ధమైన ఘటన బుధవారం రంగారెడ్డి మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాదర్‌గుల్‌కు చెందిన ఒక ప్రయివేట్ స్కూల్ బస్సు బుధవారం మధ్యాహ్నం విద్యార్థులు ఇండ్ల వద్ద దించి ఆరంగర్ నుంచి నాదర్‌గుల్ వైపు వెళుంది. లక్ష్మీగూడ ప్రధాన రహదారిపైకి రాగానే బస్సులోని ఇంజన్‌లో నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. గమనించిన బస్సు డ్రైవర్ హరి ప్రసాద్ రోడ్డుపై బస్సును ఆపి వెంటనే కిందికి దిగిపోయాడు. క్షణాల్లో మంటలు పూర్తిగా బస్సు మొత్తం వ్యాపించాయి. ఆ సమయంలో విద్యార్థులు ఎవరూ బస్సులో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న చంద్రాయన్‌గుట్ట ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతయింది. బస్సు ఇంజన్‌లో నుంచి మంటలు రావడం వల్లే ఈ ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డెత్ గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వాలి

- విద్యాశాఖ కార్యదర్శికి టిఎంసిటిఎ వినతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు డెత్ గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్‌ను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టిఎంసిటిఎ డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాను బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు, టిపిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. 194 మోడల్ స్కూళ్లలో 2013 నుంచి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నామని తెలిపారు. వారంతా సీపీఎస్ పరిధిలో ఉన్న రెగ్యులర్ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రతినెలా తమ వేతనాల నుంచి పది శాతం కోత విధిస్తున్నదని వివరించారు. ప్రభుత్వం కూడా పది శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తున్నదని తెలిపారు. సిపిఎస్ ఉద్యోగి మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి డెత్ గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ వంటి ప్రయోజనాలు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు అందడం లేదని పేర్కొన్నారు. 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు డెత్ గ్రాట్యుటీ చెల్లించాలని కోరుతూ 2018, మే 23న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 60ని విడుదల చేసిందని గుర్తు చేశారు. సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలకు ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వాలని కోరుతూ 2021, జూన్ 11న రాష్ట్ర ప్రభుత్వం జీవోనెంబర్ 58ని విడుదల చేసిందని వివరించారు. ఆ రెండు జీవోలను మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

కెసిఆర్‌తో కెటిఆర్, హరీశ్‌రావు భేటీ

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చర్చ
- ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో సమావేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో రోడ్ షోలు, ప్రచార వ్యూహాలపై, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశం చర్చకు వచ్చినట్టు సమాచారం.. జూబ్లీహిల్స్‌లో ప్రచారం ఎలా చేస్తున్నారు.. ఓటర్ల నాడీ ఎలా ఉంది అని కెసిఆర్ ఆరా తీసినట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ప్రచారం, 40 మంది బీఆర్ఎస్ స్టార్ కంపైనర్ల ప్రచార తీరుపై చర్చ సాగినట్టు తెలిసింది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని తిరిగి దక్కించుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను తెలియజేయాలని బీఆర్ఎస్ నేతలు వ్యూహాలకు పదును పెడుతున్నట్టు సమాచారం. దీనికితోడు జూబ్లీహిల్స్ ఇన్‌చార్జిలతో ఎర్రవల్లిలో మాజీ సీఎం కేసీఆర్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కేసీఆర్ పాల్గొంటారన్న చర్చ కూడా జరుగుతోంది.

జర్నలిస్టుల స్థలాన్ని కాపాడిన హైడ్రా

- 38 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ కంచె

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం పేట్‌బషీరాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. సర్వే నంబరు 25/2లోని 38 ఎకరాల భూమి చుట్టూ బుధవారం ఫెన్సింగ్ వేసింది. 2008లో రాష్ట్ర ప్రభుత్వం ఆ భూమిని జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ మ్యూచ్యువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి కేటాయించింది. ఈ భూమిని జర్నలిస్టులకు కేటాయిస్తూ హెచ్ఎండిఎ కస్టడీలో ప్రభుత్వం ఉంచిన విషయం విదితమే. అయితే, ఈ కేటాయింపులపై కొంతమంది కోర్టుకెళ్లడంతో అక్కడ జర్నలిస్టులకు ప్లాట్ల పంపిణీ జరగలేదు. కోర్టులో కేసు నడుస్తుండగానే.. మరోవైపు అక్కడ ఆక్రమణలు జరుగుతున్నాయని ఆ యూనియన్ హైడ్రాకు ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై అక్కడ రెవెన్యూ, హెచ్ఎండిఎ అధికారులు కూడా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండిఎ అధికారులతో కలిసి హైడ్రా క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. ఆక్రమణలు జరిగినట్టు నిర్ధారించుకుంది. ఇప్పటికే కొంతమంది ఇండ్లు కట్టుకుని ఉండగా, వాటి జోలికి వెళ్లకుండానే ఇంకా ఖాళీగా ఉన్న భూమి చుట్టూ బుధవారం ఫెన్సింగ్ వేసింది. ఈ విషయమై కొంతమంది అభ్యంతరాలు వ్యక్తం చేయగా కోర్టు తీర్పు ప్రకారం ఆ స్థలం కేటాయింపులు జరుగుతాయని, ఈ లోగా ఆక్రమణలు జరగకుండా ప్రభుత్వ భూమిని కాపాడుతున్నట్టు హైడ్రా స్పష్టం చేసింది. అలాగే అక్కడ ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్న వారితో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో రికార్డులను పరిశీలిస్తామని హైడ్రా కమిషనర్ చెప్పారు. ఈ సమావేశంలో హైడ్రా, రెవెన్యూ, హెచ్ ఎండిఎ, మున్సిపల్ అధికారులు కూడా ఉంటారని తెలిపారు.

జిపి కార్మికుల హామీలు నెరవేరేదెన్నడో?

- ఇంకా పట్టాలెక్కని కనీస వేతనాలు
- రూ.9,500 వేతనంతోనే బతుకులెళ్లదీస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు
- పరిశీలన దశలోనే 51 జిఓ రద్దు అంశం
- వేతనం కోసం ప్రతి నెలా ఎదురుచూపులే

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

'కనీస వేతనాలు అమలు చేస్తాం.. ప్రాణాలు తీస్తున్న మల్టీపర్పస్‌కు సంబంధించిన జిఓ 51ను రద్దు చేస్తాం..అందర్నీ ఆన్‌లైన్‌లో ఎక్కించి వేతనాలు దక్కేలా చూస్తాం ' అని అధికార పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇంకా పట్టాలెక్కలేదు. అవన్నీ పరిశీలన దశలోనే ఉన్నాయి. టిఎస్ బీపాస్ ద్వారా వేతనాలు విడుదలవుతున్నప్పటికీ ప్రతి నెలా జీత మెప్పుడు వస్తుందా? అని ఎదురు చూడాల్సిన పరిస్థితి. రెండో పిఆర్‌సిలో చేర్చి కనీస వేతనాలు ఇవ్వాలనే డిమాండ్‌తో పంచాయతీ కార్మికులు నిరంతరం పోరాటాలు చేస్తున్నా రాష్ట్ర సర్కారు పెద్దగా పట్టించుకోవట్లేదు.

గ్రామ పంచాయతీల్లో 56 వేల మందికిపై మల్టీపర్పస్ వర్కర్లు పనిచేస్తున్నారు. అందరి పేర్లను ఆన్‌లైన్‌లో ఎక్కిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీనిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 49,460 మందిని మాత్రమే ఆన్‌లైన్‌లో ఎక్కించింది. వారికి మాత్రమే టిజి బిపాస్ ద్వారా వేతనాలు అందుతున్నాయి. ఇంకా ఆన్‌లైన్‌లో ఎక్కని కార్మికులు ఇంకా ఆరు వేల మందికిపైనే ఉన్నారు. హనుమకొండ జిల్లా ఉప్పల్ పంచాయతీలో పది మంది కార్మికుల పేర్లు ఇంకా ఆన్‌లైన్‌లో ఎక్కలేదు. జనగామ జిల్లాలో స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో 32 మంది పేర్లు ఎక్కలేదు. వారికి పది నెలల నుంచి వేతనాలు అందట్లేదు. జగిత్యాల జిల్లాలో 50 మంది పేర్లు ఎక్కలేదు. వేతనాలు పంచుకునే దగ్గర ఆన్‌లైన్‌లో ఎక్కిన, ఎక్కని కార్మికుల మధ్య గొడవలు జరుగుతున్న పరిస్థితి. కొన్ని చోట్ల అధికారులే ఆన్‌లైన్‌లో ఎక్కని వారు పనులకు రావొద్దని మొహం మీదనే చెబుతున్న పరిస్థితి. ఇన్నేళ్ల నుంచి పనిచేసిన తమను ఇప్పుడు బయటకు వెళ్లిపోమంటే ఎక్కడకు పోయి బతకాలని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపాల్సిన అవసరముంది. మల్టీపర్పస్ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీనిచ్చింది. అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా ఇంకా ఆ హామీ పట్టాలెక్కలేదు. తమను రెండో పీఆర్సీ పరిధిలో చేర్చి కనీస వేతనం ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులు సుదీర్ఘ కాలంగా పోరాటాలు చేస్తున్నారు. వారికి కనీస వేతన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత రాష్ట్ర సర్కారుపై ఉంది. ఇన్సూరెన్స్‌ను వర్తింపజేస్తామని మంత్రి సీతక్క, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషన్ పలుమార్లు హామీలిచ్చినా ఇంకా అమలు చేయడం లేదు. దీన్నీ పరిష్కరించాల్సిన అవసరముంది. రాష్ట్రంలో మల్టీపర్పస్ పనివిధానం అనేక మంది పంచాయతీ కార్మికుల చావులకు కారణమవుతున్నది. ట్రాక్టర్లు నడపటంపై అవగాహన లేక, విద్యుత్ స్తంభాలపై లైట్లు వేసే పని రాక వందకుపైగా కార్మికులు చనిపోయారు. ఈ నేపథ్యంలోనే ఆ పనివిధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్ బలంగా ఉంది. ఇదే అంశంపై సిఐటియు బృందం పలుమార్లు సీతక్కను కలిసి విన్నవించింది. జీవో 51ను రద్దు చేసే అంశం తమ పరిశీలనలో ఉందని కూడా హామీనిచ్చారు. కాని, ఆ దిశగా చర్యలు మాత్రం లేవు. మల్టీపర్పస్ పనివిధానాన్ని రద్దు చేసి కేటగిరీల వారీగా సిబ్బందిని నియమించాల్సిన అవసరముంది. ఇప్పుడు అన్ని పంచాయతీల్లోనూ 2011 జనాభా లెక్కల ప్రకారం నియమించిన కార్మికులే పనిచేస్తున్నారు. పంచాయతీల్లో జనాభా పెరిగిన నేపథ్యంలో ఆ లెక్కన కార్మికులను నియమించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కొన్ని పంచాయతీల్లో పదవీ కాలం చివర్లో వచ్చిన గ్రాంట్లను సర్పంచులు వాడేసుకున్నారు. ఆ కాలానికి సంబంధించి వరంగల్, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, తదితర జిల్లాల్లో రెండు, మూడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.

పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి : హరీశ్ రావు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మధ్యాహ్న భోజన పథకం సహా విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, స్కావెంజర్ల తొమ్మిది నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రేవంత్ రెడ్డి ప్రకటనలు ఘనం, ఆచరణ శూన్యమని విమర్శించారు. గాలి మాటలతో ప్రజలను ఇంకెంత కాలం మోసం చేస్తవు రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు తొమ్మిది నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని దుయ్యబట్టారు. చిరుద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం మీకు చేతకాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్ల వంటి చిరుద్యోగులు వేతనాల కోసం ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పేద విద్యార్థుల కడుపు నింపే మధ్యాహ్న భోజన పథకం నిధులు సైతం ఏడాదిగా పెండింగ్‌లో పెట్టారని చెప్పారు. కెసిఆర్ ప్రారంభించిన సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని నిలిపేశారనీ, మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా అమలు గాలికి వదిలేశారని విమర్శించారు. విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న సిఎం సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని గొప్పలు చెప్పి, ఆచరణలో మాత్రం గాలికొదిలేశారని తెలిపారు. మీ మాటల మాయాజాలంతో ఎంతకాలం ఉద్యోగులను మోసం చేస్తారు?, సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులైన బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని మానసికంగా వేధించడం అమానవీయం, అనైతికం అని తప్పుపట్టారు. రిటైర్ మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలు తరబడి ఎదురు చూస్తున్నామని చెబుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతోందని తెలిపారు.